బీకాం విద్యార్థులకు టాలీపై అవగాహన ఉండాలి

● మాస్టర్ ట్రైనర్ వేణుగోపాల్‌రావు

వేణుగోపాల్‌రావును సన్మానిస్తున్న అధ్యాపకురాలు అపర్ణ, విద్యార్థులు

రామగిరి, మార్చి 25 : బీకాం చదివిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు అధికంగా ఉన్నాయని, అయితే కోర్సులో భాగంగా టాలీని నేర్చుకోవాలని టాలీ ఎడ్యుకేషన్ సంస్థ నిర్వాహకులు, మాస్టర్ ట్రైనర్ ఎన్.వేణుగోపాల్ సూచించారు. నల్లగొండ శివారులోని చర్లపల్లిలో గల సాంఘీక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల డిపార్టుమెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బీకాం తృతీయం సంవత్సరం విద్యార్థులకు టాలీ, జీఎస్‌టీ అంశాలపై నిర్వహించిన అవగాహన, ఓరియంటేషన్ శిక్షణపై ఆయన అవగాహన కల్పించారు. టాలీ కోర్సులు నేర్చుకోవడంతో కలిగే లాభాలు, జీఎస్‌టీపై వివరించారు. బీకాం సెమిస్టర్ పరీక్షల్లో ఈ అంశాలపై ప్రశ్నలు, ప్రాక్టికల్స్‌లో ఎలా సమాధానాలు రాయాలి, సర్వీసుల ఇంట్రా ఎలా ఉండాలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌తో ద్వారా తెలిపి విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. అనంతరం కామర్స్ అధ్యాపకురాలు అపర్ణ ఆధ్వర్యంలో ఆయను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నీలకంఠ రామస్వామి రథోత్సవం

శివన్నగూడెంలో నీలకంఠస్వామి రథోత్సవంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

మర్రిగూడ, మార్చి 25 : మండలంలోని శివన్నగూడెంలో నీలకంఠ రామస్వామి రథోత్సవాన్ని శివన్నగూడెం, నర్సిరెడ్డిగూడెం, చర్లగూడెం గ్రామస్తులతోపాటు పరిసర గ్రామాల ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సతీసమేతంగా రథంపై కొలువుదీరిన స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, ఎంపీటీసీ దాసరి మమతాగోపాల్, మాజీ సర్పంచ్‌లు చెర్కు లింగం గౌడ్, చిట్యాల యాదగిరిరెడ్డి, నక్క యాదగిరి, చిట్యాల రంగారెడ్డి, పెరుమాళ్ల చంద్రయ్య, ఊరిపక్క మహేందర్, లెంకల పల్లి పాపాచారి పాల్గొన్నారు.

వైభవంగా పార్వతీరామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవం

పార్వతీరామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవంలో భాగంగా భక్తులకు మంగళసూత్రాన్ని చూపుతున్న వేద పండితులు

వేములపల్లి, మార్చి 25 : మండలంలోని ఆమనగల్లులో కొలువైన పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని సోమవారం తెల్లవారుజామున వేదపండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, ధర్మకర్తలు లొండ కళమ్మ, పెరుమాళ్ల జోజి, కొండా వెంకన్న, వాకిట భిక్షం, ముత్యాల యుగంధర్, సందీప్, మాజీ సర్పంచ్ ఝాన్సీప్రవీణ్, అర్చకులు పాల్గొన్నారు.

కనుల పండువగా వేంకటేశ్వరుడి కల్యాణం

కల్యాణోత్సవానికి స్వామివారిని పల్లకీలో తోడ్కొని వస్తున్న ఆలయ చైర్మన్ విజయ్‌కుమార్‌రెడ్డి

నిడమనూరు, మార్చి 25 : మండలంలోని ముప్పారంలో గల పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. వందల ఏండ్ల క్రితం వెలసిన వెంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ఏటా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని ఆలయ అర్చకులు మత్స్యగిరి స్వామి పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ యడవల్లి విజయ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఈఓ నవీన్‌కుమార్, ఎంపీటీసీ నాగేంద్రానారాయణ, పాపయ్య, సైదులు, వెంకటరమణ, శ్రీను, వీరేశం పాల్గొన్నారు.

నేడు కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

చిట్యాల, మార్చి 25 : స్థానిక కనకదుర్గ ఆలయం 21వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు తెలిపారు. దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు సుప్రభాతంతో ప్రారంభమయ్యే ఉత్సవాల్లో భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్
విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

PLOT FOR SALE
★విజయవాడ హైవే @ రామోజీ ఫిల్మ్‌సిటీ
ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9666607146.
NT-5746

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు బాగా నచ్చిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॰ చర్లపల్లి, మం॰ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777030 | దామరచర్ల : 9182777030
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777106 | తాడూర్ : 9182777030

రామగిరి : హోలీ వేడుకల్లో పాల్గొన్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎస్పీ చందనా దీప్తి , ఏఎస్పీ రాములునాయక్

సంబురంగా హోలీ

వసంతంలో వచ్చిన తొలి పండుగ హోలి వేడుకలు జిల్లా వ్యాప్తంగా వాడవాడలా ఘనంగా జరిగాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా వేడుకలను సంబురంగా జరుపుకొన్నారు. రంగులు చల్లుకుంటూ చిన్నారులు, యువత చిందులు వేశారు. హోలీ వేడుకలతో ఆయా కాలనీలు సందడిగా కనిపించాయి. మధ్యాహ్నం 12 గంటల వరకు వేడుకలు అంబరాన్నంటాయి. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు తమ కార్యాలయాల్లో నిర్వహించిన వేడుకల్లో సంతోషంగా గడిపారు. –నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్, మార్చి 25

మిర్యాలగూడ : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి హోలీ వేడుకలు జరుపుకొంటున్న మిర్యాలగూడ యోగా క్లబ్ సభ్యులు

నకిరేకల్ : హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

త్రిపురారం : సత్యంపాడుతండాలో కుటుంబ సభ్యులతో హోలీ సంబురాల్లో పాల్గొన్న మాజీ ట్రైకార్ చైర్మన్ రామచందర్‌నాయక్

హాలియా : హోలీ సంబురాల్లో కుందూరు రఘువీర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : గుమ్మడవెల్లిలో హోలీ ఆడుతున్న చిన్నారులు, మహిళలు

మర్రిగూడ : హోలీ వేడుకల్లో చిన్నారులు

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



త్రిపురారం : వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ యువకులు



కట్టంగూర్ : హోలీ సంబురాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

నార్కట్‌పల్ల : హోలీ జరుపుకొంటున్న యువకులు

చిట్యాల : హోలీ వేడుకల్లో యువకులు

తిరుమలగిరి(సాగర్) : రంగుండ్ల గ్రామంలో ...

కేతేపల్లి : కొత్తపేటలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తేజస్విని

శాలిగౌరారం : హోలీ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నాగరాజుగౌడ్ తదితరులు

వేములపల్లి : మొల్కపట్నంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువత

ఘనంగా అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

సాయి మణికంఠ స్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న పూజారులు, పాల్గొన్న భక్తులు

కట్టంగూర్, మార్చి 25 : మండల కేంద్రంలోని సాయి మణికంఠ దేవాలయంలో సోమవారం అయప్ప స్వామి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజారి కోటారి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో గణపతి హోమం, అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం దివ్య పదునెట్టాబండి(18 మెట్ల) పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, కోశాధికారి గుడిపాటి శివప్రసాద్ దంపతులు, సభ్యులు కడవేరు మల్లికార్జున్, ఇల్లెందుల గోపీనాథ్, పిల్లలమర్రి ఉపేందర్, చెరుకు కాశి, గద్దపాటి దానయ్య, ఊట్కూరి రాజశేఖర్, పొడిచేటి నాగేశ్వరి, మద్దెల పద్మజ, ఇల్లెందుల సంధ్య, జానకి పాల్గొన్నారు.

వరికి నిప్పంటిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

● ఎస్ఐ నరేశ్‌కు బాధిత రైతు ఫిర్యాదు

మిర్యాలగూడ రూరల్, మార్చి 25 : చేతికొచ్చిన పంటకు నిప్పటించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని వెంకట్రాద్రిపాలేనికి చెందిన బాధిత రైతు బారెడ్డి అశోక్‌రెడ్డి సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం.. నందిపహాడ్ శివారులో సర్వే నంబర్ 349/1 లో 2.07 ఎకరాల భూమిలో సాగు చేసిన వరికి బరపటి సోమయ్య సోమవారం నిప్పంటించి తగులబెట్టగా అతనిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై రూరల్ ఎస్ఐ నరేశ్‌ను వివరణ కోరగా.. రైతు ఫిర్యాదును స్వీకరించి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం

మాడ్గులపల్లి, మార్చి 25 : మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన కొమ్ము సైదులు చిన్న కూతురు కొమ్ము సుస్మిత(18) సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట కొమ్ము దుర్గయ్య, పందిరి జానయ్య, శ్రీనివాస్, కొమ్ము రమేశ్, శ్రీను, అశోక్, ప్రవీణ్, అంజయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

నవజాత శిశువు మృతదేహం

చండూరు, మార్చి 25 : అప్పుడే పుట్టిన గుర్తుతెలియని నవజాత శిశువు మృతదేహం కలకలం రేపిన సంఘటన చండూరు మండలం పరిధిలోని బంగారిగడ్డలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వెనుక సోమవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన కొందరు మహిళలకు నవజాత శిశువు మృతదేహం కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దాంతో అక్కడకి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని 108వాహనంలో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం అంతక్రియలు నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు చండూరు ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు.

కనులపండువగా రాజగోపురం వార్షికోత్సవం

శాంతి కల్యాణంలో పాల్గొన్న వీరేశ్‌రెడ్డి దంపతులు

శాలిగౌరారం, మార్చి 25 : మండల కేందరంలోని సీతారామచంద్ర స్వామి ఆలయానికి ప్రధాన రాజగోపురం ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం రాజగోపురం నిర్మాణం దాత, రామగిరి గ్రామ విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు చామల రాంరెడ్డి, సృజన దంపతుల కుమారుడు చామల వీరేశ్‌రెడ్డి దంపతుల అధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు శేషబట్టార్ నర్సింహాచార్యులు, రత్నమాచార్యులు, జగన్‌మోహనాచార్యులు సీతారామచంద్ర స్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి శాంతి కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో చామల వెంకటరమణారెడ్డి, మహేందర్‌రెడ్డి, బండారు శంకరయ్య, నిమ్మల వీరస్వామి, గోదల వెంకట్ రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.